విద్యార్థులకు రాగి జావ పంపిణీ చేసిన మేయర్

విశాలాంధ్ర - తిరుపతి : జగనన్న గోరుముద్దలో మరో పోషకాహారం.. వారానికి మూడు రోజులు విద్యార్థులకు రాగి జావ అందిస్తాం మేయర్ డాక్టర్ శిరీష ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో బడి పిల్లలకి అందరికీ రాగి జావ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభమంచినారు. అందులో భాగంగా తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని పండిత్ జవహర్లాల్ నెహ్రూ నగరపాలక ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ధ లో భాగంగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం నగర మేయర్ డాక్టర్ శిరీష ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ బడికి వెళ్తున్న పిల్లలకు కనీసం పౌష్టికారం అందించాలని, ఎదిగే చిన్నారులకు అది ఎంత అవసరమో ఆలోచించి జగనన్న గోరుముద్ద పేరుతో రుచికరంగా రోజుకు మెనూ తీసుకొచ్చారు. చిన్నారులకు మరింత ఆరోగ్యవంతంగా తీర్చి దిద్దేందుకు అదనంగా రాగి జావ అందిస్తున్నారు.రాగి, బెల్లం మంచి పోషకాలు ఉంటాయని, రాగిలో పొటాషియం, మినరల్స్, బెల్లం ఐరన్ ఉంటాయని, ఇవి పిల్లలకి రక్త హీనతను నివారిస్తుందని తెలియజేశారు. ఇది వారానికి మూడు రోజులు మంగళ, గురు, శనివారం విద్యార్థిని, విద్యార్థులకు రాగి జావ అందజేస్తారని తెలిపారు.ప్రభాకర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం భారీగా నిధులు కేటాయిస్తుందని అందులో భాగంగా రాగి జావ ప్రముఖ్యతను వివరించారు.థాంక్యూ జగన్ మామయ్య అంటూ విద్యార్థి, విద్యార్థులు కేరింతలు కొట్టారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మునిశేఖర్, పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు, కార్పొరేటర్ బసవ గీత, వైఎస్ఆర్సిపి నాయకులు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

రాగిజావ పంపిణీ కార్యక్రమంలో జడ్పిటిసి

విశాలాంధ్ర- సత్యవేడు: విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రాగి జావా పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు తిరుపతి జిల్లా సత్యవేడు జడ్పిటిసి విజయలక్ష్మి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో అమలు జరుగుతున్న జగనన్న గోరుముద్ద పథకంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో రాగిజావా పంపిణీ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి,ఎంపీడీవో బాలగణేష్ ,ఎంఈఓ రవి,తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా జడ్పిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ చదువుకుంటున్న విద్యార్థులందరికీ బలవర్ధకమైన ఆహారం పంపిణీ చేయాలని ఉద్దేశంతో మెనులో కూడా ప్రభుత్వం మార్పులు తీసుకొచ్చిందన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి రుసి చూశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాం ప్రసాద్ రెడ్డి,మండల పరిషత్ కోఆప్షన్ సభ్యురాలు మస్తానీ,వైఎస్ఆర్ సీపీ నాయకులు పునీత్ కుమార్,రాబిన్, టెంకాయల కిష్టయ్య,శ్రీధర్ రెడ్డి,పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాండురంగయ్య, కుమార్, రవి, కార్తీక్ కుమార్ ,సూర్య కుమార్, సుబ్బరాయుడు, శ్రీదేవి,సరస్వతి,సురేఖ,పలువురు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ సంఘసంక్షేమ దినోత్సవం

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి జిల్లా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం లోని పాపులేషన్ స్టడీస్ అండ్ సోషల్ వర్క్ విభాగం నందు ప్రపంచ సంఘ సంక్షేమ దినోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్క్ కో ఆర్డినేటర్ ఆచార్య డి సాయి సుజాత మాట్లాడుతూ సామాజిక సేవ దృక్పథాన్ని ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అలాగే సంఘసంక్షేమ శాస్త్రాన్ని విస్తృత స్థాయిలో తీసుకు వెళ్ళవలసిన ఆవశ్యకతను గురించి విద్యార్థులకు వివరించారు విభాగాధిపతి డాక్టర్ టి. చంద్రశేఖరయ్య మాట్లాడుతూ సంఘసంక్షేమ దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించినారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రిన్సిపాల్ ఆచార్య పద్మనాభం మాట్లాడుతూ నేటి సమాజంలో తోటి వారికి సాయం చేయాలనే ఆలోచన సన్నగిల్లిందని ప్రతి ఒక్కరు ఇతరులకు తమకు తోచిన విధంగా సహాయం చేయాలని అదే మానవ సంబంధాలను పెంపొందిస్తుందని తెలిపారు. పి శంకరనారాయణ మాట్లాడుతూ హెల్ప్ ఏజ్ ఇండియా యొక్క సేవలను అలాగే ఎల్డర్ లైన్ యొక్క సేవలను గురించి వివరించడం జరిగింది. ఎం.ఎస్. రవి హానరబుల్ ప్రెసిడెంట్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తిరుపతి వారు మాట్లాడుతూ వయోవృద్ధుల సమస్యలను వారి పట్ల సమాజం యొక్క బాధ్యతలను అలాగే ఉమ్మడి కుటుంబాల వ్యవస్థ యొక్క ఆవశ్యకతను గురించి వివరించినారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు రెడ్డి ప్రెసిడెంట్ రామలింగారెడ్డి సెక్రటరీ తమ అభిప్రాయాలను పంచుకోవడం జరిగింది పూర్వ విద్యార్థి రాజశేఖర్ రెడ్డి ఎల్డర్ లైన్ 14567 యొక్క ఆవశ్యకతను సేవలను గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీల్ కుమార్ డాక్టర్ రీనా డాక్టర్ కోదండరాంరెడ్డి డాక్టర్ పార్థసారథి డాక్టర్ శివప్ప విభాగ ఇతర సిబ్బంది భాగ్యలక్ష్మి శ్రీహరి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రజలందరికీ శుభ కృత్ నామ ఉగాది శుభాకాంక్షలు

విశాలాంధ్ర -తిరుపతి : జిల్లాలోని ప్రజలందరికీ శుభ కృత్ నామ తెలుగు సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఉపముఖ్యమంత్రి, ఎక్సైజ్ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి కె.నారాయణ స్వామి రాష్ట్ర విద్యుత్తు, అటవీ భూగర్భ గనుల శాఖామాత్యులు పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి మరియు గౌ.రాష్ట్ర పర్యాటక, యువజన క్రీడా శాఖా మంత్రి ఆర్.కె.రోజా, చిత్తూరు తిరుపతి ఎంపీ లు రెడ్డప్ప, మద్దిల గురుమూర్తి, గౌ జిల్లా పరిషత్ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, శాసన మండలి సభ్యులు, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, ఎస్.పి పరమేశ్వర్ రెడ్డి, శాసన సభ్యులు, జే.సి. డి.కే. బాలాజీ, డి ఆర్ ఓ శ్రీనివాస రావు.తెలుగు వారు జరుపుకునే ఈ ఉగాది పండుగను మనం తెలుగు సంవత్సరాదిగా సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటామని, సహృద్భావ వాతావరణంలో ప్రజలందరూ జరుపుకోవాలని తెలిపారు. ఉగాది పచ్చడిని ఆరు రుచుల (తీపి, పులుపు, వగరు, కారం, చేదు, ఉప్పు) సమ్మేళనంతో తయారుచేసే ఈ ప్రసాదం ఎంతో విశిష్టమైనది అని అన్నారు. తెలుగు సంవత్సరాది ప్రారంభం నుండి మొత్తం ప్రజలు సంతోషంగా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో పాడి పంటలతో సిరి సంపదలతో తుల తూగాలని, జిల్లాకు పరిశ్రమలు మరిన్ని రావాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కలగాలని వారు ఆకాంక్షించారు.

సర్వ మానవాళికి దిక్సూచిక భగవద్గీత : మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి

విశాలాంధ్ర శ్రీకాళహస్తి : సర్వ మానవాళికి దిక్సూచిక భగవద్గీత అని మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి అన్నారు. శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భగవద్గీత మహా గ్రంధాన్ని రోజుకి ఒకటి చొప్పున పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తొట్టంబేడు మండలం సింగమాలకు చెందిన భక్తవత్సలం జెసిఎస్ మండల కన్వీనర్ కి భగవద్గీత మహా గ్రంధాన్ని శ్రీకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మల్లెంబాకం ముని కృష్ణారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవద్గీత సర్వ మానవాళికి దిక్సూచిక అని, భగవద్గీతను ప్రతిరోజు పఠనం చేయడం ద్వారా ప్రతి మనిషిలో మార్పు వస్తుందని తెలియజేశారు. భగవద్గీత ఎందరో మహానుభావులకు మార్గదర్శనైందన్నారు. మహాత్మా గాంధీ లాంటివారు భగవద్గీత గ్రంథాన్ని ప్రతిరోజు చదువుతూ ముందుకు వెళ్లారన్నారు. భగవద్గీత ఎక్కడ ఉంటుందో అక్కడ విజయం తథ్యమన్నారు. భగవద్గీత చదవాలన్న కోరిక ఉన్నవారు తనను సంప్రదిస్తే ఉచితంగా అందజేస్తానని తెలియజేశారు. అనంతరం భక్తవత్సలం మాట్లాడుతూ చిన్ననాటి నుంచే రామాయణం, మహాభారతం గ్రంథాలపై తనకు ఆసక్తి ఉందని, ఆధ్యాత్మికంగా దైవ కార్యక్రమంలో పిల్లలకు, పెద్దలకు రామాయణం, మహాభారతం, ఇతిహాసాలపై ఉపన్యాసం ఇస్తానన్నారు. జీవితంలో రాజకీయంలో ఉన్నత స్థితిలోకి రావాలన్నా ఇతిహాసాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. భగవద్గీత మహా గ్రంథాలను ఉచితంగా అందిస్తున్నటువంటి మల్లెంబాకం మునికృష్ణారెడ్డిని అభినందించారు. ఎంతో దైవ సంకల్పం లేకపోతే ఇటువంటి కార్యక్రమం నిర్వహించలేమన్నారు. శ్రీకృష్ణుని కృపకటాక్షములు ఎల్లవేళలా అతనికి ఉండాలని దేవుని ప్రార్థిస్తున్నామన్నారు.

32 ఏళ్ల నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :శేషాచల కొండల నుంచి వచ్చే వరదనీరు ఉరవ కాలువ గుండా ప్రవహించి సమీప కాలనీలను ముంచుతోంది.వర్షం వచ్చినపుడల్లా ఆయా కాలనీ వాసుల భయంతో కాలం గడుపుతూ వచ్చారు.ఆ కాలువలో వరదనీటికి మురుగునీరు తోడవడంతో నిత్యం దుర్గంధ భరితంగా తయారై దోమలకు నెలవవుతుంటుంది.గత 32 ఏళ్లుగా ఆ సమస్యను తీర్చే వారు లేరు.ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన ఎంత మందికి చెప్పినా ఫలితం లేదు. తిరుపతి రూరల్ మండల ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇటీవల చేపట్టిన గడప గడపకు మహా పాదయాత్రలో ఆ సమస్యను వివరించారు.అంతేకాదు ఉరవ కాలువ వల్ల అక్కడి వాసులు పడుతున్న బాధను కళ్లారా చూసిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి వివరించారు.ఎలాగైనా ఆ సమస్యకు పరిష్కారం చూపాలన్న ఆలోచనతో ఎమ్మెల్యే చెవిరెడ్డి తుడా నుంచి రూ.1.37 కోట్లు ఇవ్వగా మండల పరిషత్ సాధారణ నిధుల నుంచి రూ. 35 లక్షలు విడుదల చేశారు.ఉరవ కాలువకు ఇరువైపులా పటిష్ట గోడలు ఏర్పాటు చేసి కాలనీలకు ముంపు లేకుండా చర్యలు తీసుకున్నారు.ఇలా 32 ఏళ్ల కాలం నాటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో ఆయా కాలనీల వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాలువ నిర్మాణ పనులు పూర్తి కావడానికి మరో నెల రోజులు పడుతుందని,ఆ తర్వాత ఎంత భారీ వర్షం వచ్చినా కాలనీ వాసులకు ఇబ్బంది ఉండదన్నారు.అంతేకాక సప్తగిరి కాలనీ పంచాయతీలో రూ.6.70కోట్లతో జరుగుతున్న ఇతర అభివృద్ధి పనులను కూడా పరిశీలించారు.

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) న్యూరో సర్జరీ మరియు ఫిజియోథెరఫి, విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో

ప్రపంచ తల గాయాల అవగాహన దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.బి.వెంగమ్మ , న్యూరోసర్జరి సీనియర్ ప్రొఫెసర్ (న 1 "తె స జసిఎం (ప్రసాద్‌గారు, తిరుపతి ట్రాఫిక్ 05 కాటమరాజు గారు, తిరుపతి ట్రాఫిక్ వెస్ట్ జోన్ 05 విజయశేఖర్,న్యూరోసర్జరి అసోసియేట్ (ప్రొ. డా. వెంకట్ అసోసియేట్ ప్రొఫెసర్ ఫిజియోథెరఫి శ్రీకుమారి సంయుక్తంగా జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.తిరుపతి (ట్రాఫిక్ 052 కాటమరాజు మాట్లాడుతూ... ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల (ప్రకారం రోడ్డు(ప్రమాదాలు ప్రతి నిమిషానికి 2 కంటే ఎక్కువ జరుగుతున్నాయని వీటి వల్ల ప్రతి సంవత్సరం 18 లక్షల మంది మరణిస్తున్నారనితెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా మధ్య వయస్సు గల పిల్లలు, యువకుల మరణాలకు రోడ్డు (ప్రమాదాలే ప్రధాన కారణమని"పేర్కొన్నారు. ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ మరియు సీటు బెల్ట్ తప్పని సరిగా వాడాలని దీని వలన మరణాలుతగ్గుతాయని తెలియ జేశారు. ఈ దిశగా పోలీసు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.తిరుపతి (ట్రాఫిక్ వెస్ట్ 025విజయశేఖర్ మాట్లాడుతూ ముఖాన్ని పూర్తిగా కప్పివేసే హెల్మెట్లను ధరించడం వలన ప్రాణాంతక గాయాలను 864% వరకు తలకు తగిలే గాయాలను 74% వరకు నిరోధించవచ్చునని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రోడ్డు (ట్రాఫిక్ మరణాలు, గాయాలను అరికట్టడంలో సహాయపడేలాహెల్మెట్ వాడకం తప్పని సరిగా ధరించాలని తెలిపారు. ముఖ్యంగా వాహన దారుల ఆలోచన విధానంలో మార్పు రావాలనిఆ దిశగా ప్రయత్నాలు జరగాలని అభిప్రాయపడ్డారు.న్యూరోసర్జరి సీనియర్ ప్రొఫెసర్ డా1బి.సి.ఎం. (ప్రసాద్ మాట్లాడుతూ... నిర్లక్ష్యం రోడ్డు ప్రమాదాలకుకారణమన్నారు. రోడ్డు ప్రమాదాల కారణంగా శరీరంలోని ఏ అవయవానికి దెబ్బతగిలినా చికిత్స చేసేందుకు స్విమ్స్‌లో వివిధ సూపర్‌స్పెషాలిటి విభాగాలు అందుబాటులో వున్నయన్నారు. ఒకే వేదిక పై ఇన్ని విభాగాలు రాష్ట్రంలో మరెక్కడ లేవని చెప్పారు. గోల్డెన్ అవర్ అంటే ప్రమాదం జరిగిన గంట లోపు బాధితులను సమీపంలోని న్యూరోసర్జరీ విభాగం అందుబాటులో వున్న ఆసుపత్రికి తీసుకవస్తే ప్రాణా పాయం నుంచి కాపాడే వీలుంటుందని పేర్కొన్నారు.న్యూరోసర్జరి అసోసి యేట్ ప్రొ డా. వెంకట్ మాట్లాడుతూ 16-25 సం.ల యువత ఎక్కువగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని మనదేశంలో ఏట దాదాపు 168 లక్షల మంది రోడ్డు ప్రమాదాలకు గురౌతున్నారని లక్ష మంది చనిపోతున్నారని పేర్కొన్నారు. రోడ్డు నిబంధనలు సరిగా పాటించకపోవడం నిర్లక్ష్యం కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతు న్నాయని వీటి నివారణకు పోలీస్ యంత్రాంగం గట్టి చర్యలు తీససుకోవా ల్సిన అవసరం వుందన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే తీరు, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించడంలో తీసుకోవాల్సిన జ్ఞాగత్తలపై ఆయన పవర్‌పాయింట్ ప్రజంటేషన్ సమర్పించారు.అసోసియేట్ ప్రొ. ఫిజియోథెరఫి కళాశాల డా. కుమారి రోడ్డు ప్రమాద బాధితులకు అందించే ఫిజియోథెరఫి సేవలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో స్విమ్స్ వైద్యులు, వైద్య మరియు వైద్యేతర సిబ్బంది, వివిధ విభాగాధిపతులు, పి.ఆర్.ఓ కార్యాలయ సిబ్బంది,ఎంఎస్‌డబ్ల్యూ సిబ్బంది, స్విమ్స్ ఉద్యోగులు విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీలో దాడి చేయడం భారతావనికే సిగ్గు చేటు

-టీడీపీ నేత గాదిపాకుల గోపీనాథ్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీకి చెందిన దళిత శాసనసభ్యులు బాల వీరాంజనేయస్వామి, సీనియర్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై వైసీపీ శాసనసభ్యులు దాడి చేయడం భారతావనికే సిగ్గు చేటని టీడీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాదిపాకుల గోపీనాథ్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం శ్రీకాళహస్తి పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఏపీలో ఎస్సీలకు ఇచ్చే 27 పథకాలను జగన్ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. అదేవిధంగా ఏపీలో భావ ప్రకటన స్వేచ్ఛను హరించడానికి జగన్ సర్కారు జీవో నంబరు:1 అమల్లోకి తెచ్చిందన్నారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు రావాలనే ఉద్దేశ్యంతో తెలుగుదేశం దళిత శాసనసభ్యులు బాల వీరాంజనేయస్వామి అసెంబ్లీలో పోడియం వద్దకు వెళితే వైసీపీ శాసనసభ్యులు టీజేఆర్ సుధాకరబాబు భౌతిక దాడికి దిగడం ప్రజాస్వామ్యానికే సిగ్గు చేటన్నారు. రాజకీయ భీష్ములు గోరంట్ల బుచ్చయ్య చౌదరిపై కూడా వైసీపీ శాసనసభ్యులు దాడికి ప్రయత్నించడం చూస్తుంటే మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా అనే అనుమానం వస్తోందన్నారు. అసెంబ్లీలోనే శాసనసభ్యులకు రక్షణ లేకపోతే బయట సామాన్యులకు ఏమి రక్షణ ఉంటుందని గాదిపాకుల గోపీనాథ్ ప్రశ్నించారు. దాడి తరువాత కూడా మంత్రి మేరు నాగార్జున వ్యాఖ్యలు వింటుంటే బాధ కలిగిస్తోందన్నారు. ఇలాంటి వారు మనకు మంత్రులుగా ఉండటం సిగ్గుగా ఉందన్నారు. జగన్ అధికారంలోకి వచ్చాక దళితులపై వివక్ష పెరిగి పోతోందన్నారు. అందులో భాగంగానే ఎస్సీలకు అందే 27 పథకాలు జగన్ సర్కారు రద్దు చేసిందన్నారు. అదేవిధంగా ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు కూడా దారి మళ్లించారన్నారు. ఈ విషయం ప్రతి దళితునికి తెలుసన్నారు. శాసనమండలి ఎన్నికల్లో తూర్పు, పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్రలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు విజయ దుంధుభి మోగించడంతో వైసీపీ నేతలకు కునుకు పట్టడం లేదన్నారు. అందుకే తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులపై అసెంబ్లీలో భౌతిక దాడికి తెగబడుతున్నారన్నారు. ఈ దాడిని రాష్ట్ర ప్రజలందరూ గమనిస్తున్నారని... రాబోయే రోజుల్లో వైసీపీ వారికి తగు బుద్ధి చెబుతారని గాదిపాకుల గోపీనాథ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇలాంటి నేతల పరిస్థితి అపుడు ఎలా ఉంటుందో ఒకసారి ఊహించుకోవాలని గోపీనాథ్ హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

కోటి రూపాయలు విలువచేసే ఎర్రచందనం దుంగలు, వాహనం పట్టివేత

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : ఎర్రచందనం ప్రభుత్వ సంపదని వీటిని దొంగలించడానికి ఎవరు ప్రయత్నించినా, వారు చట్టం ప్రకారం శిక్షార్హులు అవుతారని, ఇట్టి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, జిల్లా నుండి బహిష్కరణ చేస్తామని జిల్లా ఎస్పీ శ్రీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్. గట్టిగా హెచ్చరించారు.నారాయణవనం మండలంలోని తిరుపతి జిల్లా పుత్తూరు సబ్ డివిజన్ నారాయణవనం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం 8:30 గంటలకు నారాయణవనం ఎస్ఐ పరమేశ్వన్ నాయక్ మరియు వారి సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా అదే సమయంలో అతివేగంగా పుత్తూరు వైపు నుండి నారాయణవనం వైపు ఒక బొలెరో వాహనం వస్తూ ఉండటాన్ని గమనించిన పోలీసు వారు వెంటనే అప్రమత్తమై, వాహనాన్ని అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ పోలీసు వారు రోడ్డుకు అడ్డంగా ఉండటాన్ని గమనించిన వాహనం మరింత వేగం పెంచేప్రయత్నంచేస తప్పించుకోవాలని చూశారు కానీ పోలీసులు యొక్క వ్యూహం ముందు అది కొనసాగలేదు ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు వాహనంతో పాటు ఒక ముద్దాయిని అరెస్టు చేసి సుమారు 98 లక్షల విలువచేసే మేలు రకం 25 ఎర్రచందనం దుంగలను 5 లక్షల విలువచేసే బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు ఒక ముద్దాయి పారిపోగా పట్టుబడిన ముద్దాయిని వివరాలు అడగగా తన పేరు మరుదు పాండి వెళ్ళస్వామి వయసు 44 తండ్రి వెల్లస్వామి డోర్ నెంబర్ వన్1/447, మొదటి వీధి, అతన్ తంగళ్, బాల గణేషన్ నగర్ షోలవరం తాలూకా తిరువల్లూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం అని తెలిపారు పారిపోయిన ముద్దాయి ప్రధాన నిందితుడని ఇతను శేషాచలం అడవిలో ఎర్రచందనం చెట్లను కూలీల సహాయంతో నరికి వాటిని బెంగళూరు, చెన్నై లో గల ప్రధాన స్మగ్లర్లకు అమ్ముతుంటాడని పట్టుబడిన డ్రైవర్ మరుదు పాండి వేళ్ళ స్వామి వెల్లడించాడు. కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్ ఈ రోజు రేణిగుంట ఎయిర్పోర్ట్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటుచేసినమీడియాసమావేశంలోవెల్లడించారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పి. పరమేశ్వర్ రెడ్డి ఐపీఎస్ మాట్లాడుతూ జిల్లాల్లో అక్రమ రవాణాను ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదని వెల్లడించారు తిరుపతి పుణ్యక్షేత్రం గా ప్రసిద్ధిగాంచినట్టు, మేలురకమైన ఎర్రచందనానికి కూడా శేషాచలం అడవులు ప్రసిద్ధిగాంచింది. ఇక్కడ ఎర్రచందన స్మగ్లర్లు రకరకాల వ్యూహాలతో అక్రమ రవాణా చేయడానికి వారికి తగిన మార్గంలో వెళుతున్నారని, వీటిని జిల్లా వ్యాప్తంగా అరికట్టడానికి ప్రత్యేక కార్యచరణ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో భాగంగా అక్రమ రవాణా అరికట్టడానికి ఇప్పటికే ప్రత్యేక బృందాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్మగ్లర్లు ఎంత తెలివిగా ముందుకు వెళ్లినా, పోలీసుల ముందు వారి వ్యూహం కుదరదని, మేము అత్యంత వ్యూహంతో పకడ్బందీగా అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడానికి గట్టి చర్యలు తీసుకున్నామన్నారు అక్రమ రవాణాకు పాల్పడినా, సహకరించినా అట్టివారిపై కూడా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు అక్రమ రవాణాపై ఏదైనా సమాచారం ఉంటే దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు కానీ డయల్ 100 కు కానీ సమాచారం ఇచ్చి, సహకరించాలని విజ్ఞప్తి చేశారు అనంతరం చాకచక్యంగా వ్యవహరించి అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి, విలువైన ఎర్రచందనం దుంగలను, బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని, ముద్దాయిని అరెస్టు చేయడంలో విశేష ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులకు సిబ్బందికి జిల్లా ఎస్పీ రివార్డు లు ప్రకటించి, అందజేసి అభినందించారుఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ లు వెంకట్రావు అడ్మిన్, కులశేఖర్ విమల కుమారి క్రైమ్, పుత్తూరు డిఎస్పి రామరాజు, పుత్తూరు రూరల్ సిఐ సురేష్ కుమార్, నారాయణవనం, వడమాల పేట ఎస్సైలు మరియు నారాయణవనం పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారిఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం- నేడు ఉగాది ఆస్థానం

విశాలాంధ్ర - తిరుపతి :తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మార్చి 22న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయం వెలుపల ఈవో మీడియాతో మాట్లాడుతూ సంవత్సరంలో నాలుగుసార్లు ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవాలు, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు వచ్చే మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ సందర్భంగా ఆనందనిలయం మొదలుకొని బంగారువాకిలి వరకు, శ్రీవారి ఆలయం లోపల ఉప దేవాలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర వస్తువులను నీటితో శుభ్రంగా కడుగుతారని చెప్పారు. ఈ సమయంలో స్వామివారి మూలవిరాట్టును వస్త్రంతో పూర్తిగా కప్పుతారని, శుద్ధి అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర పరిమళ జలాన్ని ఆలయమంతటా ప్రోక్షణం చేస్తారని వివరించారు. ఈ పరిమళాన్ని మన పూర్వీకులు ఎంతో కృషి చేసి మనకు వరంగా అందించారని చెప్పారు. పరిమళం ప్రోక్షణం ద్వారా క్రిమికీటకాలు రాకుండా ఆలయం పరిశుభ్రంగా ఉంటుందని, గోడలు పటిష్టంగా ఉంటాయని తెలిపారు.

స్వామివారి మూలవిరాట్టుకు కప్పిన వస్త్రాన్ని తొలగించి ప్రత్యేక పూజ, నైవేద్యం కార్యక్రమాలను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించి ఉదయం 9 గంటల నుండి భక్తులకు సర్వదర్శనం ప్రారంభించినట్లు తెలిపారు. మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, బుధవారం ఉగాది ఆస్థానం సందర్భంగా బ్రేక్ దర్శనాలను రద్దు చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు మూరంశెట్టి రాములు, మారుతి ప్రసాద్, మధుసూదన్ యాదవ్, విజివో బాలిరెడ్డి, పేష్కార్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉగాది ఆస్థానం :

శ్రీవారి ఆలయంలో ఉదయం 6 గంటలకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారికి మరియు విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేస్తారు. ఉదయం 7 నుండి 9 గంటల నడుమ విమాన ప్రాకారం, ధ్వజస్తంభం చుట్టూ ఊరేగింపుగా ఆలయంలోనికి ప్రవేశిస్తారు. ఆ తరువాత శ్రీవారి మూలవిరాట్టుకు మరియు ఉత్సవమూర్తులకు నూతన వస్త్రాలను ధరింపచేస్తారు. అనంతరం పంచాగ శ్రవణం నిర్వహిస్తారు. ఉగాది ఆస్థానాన్ని బంగారు వాకిలి వద్ద ఆగమ పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహిస్తారు.

ప్రభుత్వ పాఠశాల పిల్లలకు రాగి జావ పంపిణి

విశాలాంధ్ర-వెంకటగిరి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా జగనన్న గోరు ముద్ద పథకం కింద ప్రభుత్వ పాఠశాల పిల్లలకు రాగి జావ అనే పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు అందజేయడమే లక్ష్యంగా నేడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు మంగళవారం వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోనీ రైల్వే స్టేషన్ దగ్గరలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ వేదికగా వెంకటగిరి సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ మరియు వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ పిల్లలకు రాగి జావని అందించారు. జగనన్న గోరుముద్ద పథకం ద్వారా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 44,392 స్కూళ్లలో 37,63,698 విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తోంది. అనంతరం వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలో 24వ వార్డ్ లోని వెంకటగిరి మున్సిపల్ చైర్ పర్సన్ నక్కా భానుప్రియ గారు మరియు 3వ వార్డ్ కౌన్సిలర్ ప్రభావతి అంబేద్కర్ కాలనీ మరియు పాతకోటలోని జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో పిల్లలకు రాగి జావ ని అందజేశారుఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్, కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు, నాయకులు మరియు నేదురుమల్లి అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

మ్యాచ్ అబ్జర్వర్‌గా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : చెన్నైలో ఈనెల 22 న జరుగునున్న మూడు వన్డే మ్యాచ్ కు బీసీసీఐ అబ్జర్వర్‌గా చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నియమితులయ్యారు. ఆ మేరకు బీసీసీఐ కార్యదర్శి జైషా మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.వన్డే మ్యాచ్ సందర్భంగా టిక్కెట్ల విక్రయాలు ఎలా జరుగుతున్నాయి నిర్వహణ తీరు, ప్రేక్షకులు, ఆటగాళ్ల సౌకర్యాలకు సరిగా ఉన్నాయా లేవా అనే అంశాలపై హర్షిత్ రెడ్డి పరిశీలన చేసి,మ్యాచ్ అనంతరం బీసీసీఐకు నివేదిక అందించనున్నారు.

తుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

ప్రజలందరికీ, అధికారులకు ఉగాది శుభాకాంక్షలు : చైర్మన్

విశాలాంధ్ర -తిరుపతి : తుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజలందరికీ, అధికారులకు ఉగాది శుభాకాంక్షలని అమరావతి నుండి వర్చువల్ విధానంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం అమరావతి నుండి వర్చువల్ విధానంలో తుడా చైర్మన్ పలు అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్, తుడా అధికారులతో సమీక్ష నిర్వహించగా స్థానిక కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి పాల్గొన్నారు. చైర్మన్ వివరిస్తూ తుడా ఆదాయ వనరుల మేరకు అభివృద్ధి కార్యక్రమాలలో తుడా పాలుపంచుకుంటున్నదని, మరిన్ని కార్యక్రమాలు చేపట్టడానికి అధికార యంత్రాంగం సహకరించాలని కోరారు. గ్రామీణ యువత కోసం స్పోర్ట్స్ క్లబ్ ల నిర్మాణాలు, స్టేడియం ల ఏర్పాట్లు, మొక్కలు నాటే కార్యక్రమాలు, పాఠశాలలలో పాటు సేదదీరడానికి ఫ్యామిలీ పార్కులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గతంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ళలో వసతులను మెరుగుపరచనున్నామని ప్రజా ఉపయోగ కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హర్షించదగ్గ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నందుకు ధన్యవాదాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు తప్పనిసరి సహకారం ఉంటుందని, జిల్లా కలెక్టరేట్ ప్రక్కన ఉన్న నక్కల కాలనీ వసతులను కూడా మెరుగు పరచాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమీక్షలో అమరావతి నుండి తుడా చైర్మన్, తుడా కార్యాలయం నుండి వి.సి. హరి కృష్ణ, సెక్రటరీ లక్ష్మి, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఓ.ఎస్.డి. వెంకటసుబ్బయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి విద్యాలత తదితరులు పాల్గొన్నారు.

9ఎర్రచందనం దుంగలు స్వాధీనం : ఒకరి అరెస్టు

విశాలాంధ్ర-తిరుపతి: బాకరాపేట రేంజి పరిధిలో మంగళవారం ఉదయం 9ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్సు పోలీసులు స్వాధీనం చేసుకుని ఒక స్మగ్లర్ ను అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్సు ఎస్పీ కే.చక్రవర్తి ఆదేశాల మేరకు డీఎస్పీ మురళీధర్ అధ్వర్యంలో ఆర్ఐ (ఏఆర్)సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ బాబు టీమ్ భాకరాపేట రేంజ్ చామల ఈస్ట్ బీట్ పరిధిలోని నాగపట్ల సెక్షన్ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. అన్నదమ్ముల బండ వద్ద కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలను మోసుకుని వస్తూ కనిపించారు. వారు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే వారిలో ఒకరిని పట్టుగోలిగారు. ఆ వ్యక్తిని తిరుపతి పేరూరు గ్రామం శ్రీనివాసపురంకు చెందిన సిద్దరపు శ్రీనివాసులురెడ్డిగా గుర్తించారు. అతనితో పాటు వచ్చిన రేణిగుంట కుర్రకాలువకు చెందిన మణికంఠ, కర్నాటకకు చెందిన వశీం పరారీలో ఉన్నారు. వారి కోసం గాలింపులు చేపట్టారు. శ్రీనివాసులురెడ్డిపై గతంలో ఐదు కేసులు ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. 9దుంగలు 205కిలోలు ఉండగా, రూ.2.10లక్షలు విలువ ఉంటుందని తెలిపారు. ఈ కేసును సీఐ చంద్రశేఖర్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.ఆపరేషన్ లో పాల్గొన్నసిబ్బందికి కర్నూలు రేంజి డీఐజీ సెంథిల్ కుమార్ రివార్డులు ప్రకటించారు.

శివయ్య సేవలో ఎన్ సీఆర్ సీ జాతీయ అధికార ప్రతినిధి హాస్యనటులు గుండు సుదర్శన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని మంగళవారం జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను జాతీయ అధికార ప్రతినిధి, ప్రముఖ సినీ హాస్య నటులు గుండు సుదర్శన్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు ఆధ్వర్యంలో ఈయనకు ఘనంగా స్వాగతం పలికారు. గుండు సుదర్శన్ మొదట రూ.2,500 రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు చేసుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా దర్శించుకున్నారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. దర్శనం అనంతరం ఆలయం బయట గుండు సుదర్శన్ మాట్లాడుతూ... శ్రీకాళహస్తి ప్రాంతంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను సేవలు చాలా అద్భుతంగా ఉన్నాయని ఆయన కొనియాడారు. ఈ సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని కోరుకున్నారు. తాను ప్రస్తుతం పలు సినిమాల్లో నటిస్తున్నట్లు చెప్పారు. ఈ సినిమాలు విజయవంతం కావాలని శ్రీకాళహస్తీశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను దక్షిణ భారత దేశ చైర్ పర్సన్ డాక్టర్ కేసీ కుసుమకుమారి, ఆంధ్రప్రదేశ్ మహిళా వైస్ చైర్ పర్సన్ బండారు సుచరిత, పీఆర్ వో వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు వెంకటేష్, ఫుడ్ అండ్ హెల్త్ స్టేట్ అబ్జర్వర్ హరీష్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ తాళ్లపాక సురేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు భరత్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

ప్రతిష్టాత్మకంగా రీ సర్వే కార్యక్రమం

విశాలాంధ్ర-పలమనేరు: అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో ఎటువంటి తప్పులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. మంగళవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తో కలసి పలమనేరు మండలం ఎస్ ఆర్ పురం లో నాటిన రీ సర్వే రాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు రహదారులు కు సంబంధించి సర్వే రాళ్లలో మార్కింగ్ విధానం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో సర్వే రాళ్లను నాటడానికి ఎంపిక చేసిన స్థలాలను రోవర్ ద్వారా గుర్తించి నాటేందుకు పడుతున్న సమయం గురించి అడిగారు. దగ్గరగా ఉన్న ప్రాంతాలలో సర్వే రాళ్లను నాటే కార్యక్రమం వెంటనే పూర్తి చేయాలని తరువాత దూర ప్రాంతాలకు సంబంధించి రవాణా సౌకర్యం ఏర్పాటు చేసుకుని వెళ్లాలని అన్నారు. నెట్వర్క్ ఉన్న ప్రాంతంలో ఈ కార్యక్రమం వేగ వంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వారికి కావాల్సిన అవసరాలు తో పాటు రవాణా ఇతర సౌకర్యాలను కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయి సిబ్బంది. ఇతర సహాయకులతో వేగంగా ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు. నెట్వర్క్ బాగా ఉంటే రోజుకు ఎన్ని రాళ్లు పాతగలరని అదేవిధంగా దూర ప్రాంతాల్లో ఏ విధంగా చేస్తున్నారని జిల్లా కలెక్టర్ సిబ్బందిని ప్రశ్నించారు. ఈ ప్రక్రియ వేగవంతంగా జరుపు తున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శివయ్య, తాసిల్దారు కుప్ప స్వామి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నారా దేవాన్ష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ కుమారుడు నారాదేవాన్ష్ జన్మదిన వేడుకలను పలమనేరు పట్టణంలో మంగళ వారం ఘనంగా జరిగాయి. పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్ద మాజీమంత్రి అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అనంతరం అన్న క్యాంటీన్లో పేదలకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఖాజాపీర్, గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం గౌడ్, గ్యాస్ నాగరాజు, శ్రీధర్, సుధాకర్,గిరిధర్ గోపాల్, లోకేష్, సుబ్బ నాగయ్య,ఆనంద్, శ్రీను,సుబ్బు, నదీమ్, మురళి,రామూర్తి,సాధిక్, సురేంద్ర,రవి, పర్వీన్,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీడీవో శ్రీదేవి అన్నారు ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన రాగి జావా కార్యక్రమాన్ని మంగళవారం నాడు నెల్లేపల్లి పాఠశాలలో ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన పూర్వీకులు రాగి జావా తరచూ తీసుకోవడం వల్లే ఇప్పటికీ వారు ఆరోగ్యంగా ఉన్నారని మనం కూడా ఇప్పటినుంచి ఇలాంటి ధాన్యాలతో చేసిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవచ్చునని ఆమె అన్నారు తరువాత విరక నెల్లూరు నెల్లేపల్లి సచివాలయాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందితో ఆమె మాట్లాడుతూ స్పందన లో వచ్చిన అర్జీల పై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు అదేవిధంగా జగనన్న ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని త్రాగునీటిపై దృష్టి సారించాలని సచివాలయానికి వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యే దిశగా పనిచేయాలని అప్పుడే ప్రజలకు మనపై పూర్తి నమ్మకం వస్తుందని ఆమె సచివాలయ సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల ఎంపిడిఓ కార్యాలయాన్ని మంగళవారం జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి తనిఖీ ఆకస్మికంగా చేశారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈవో మాట్లాడుతూ మండలంలో ఇళ్ల నిర్మాణాల ప్రగతిని వేగం పెంచాలని సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా యూనిఫామ్ ధరించేలా పర్యవేక్షించాలని సూచించారు. స్పందన అర్జీలను కాలయాపన లేకుండా పరిష్కరించాలన్నారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమక్షించారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాశీ ప్రసాద్, ఎంపీడీవో సుగుణమ్మ , వైసిపి నాయకులు నాదముని రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి:ఎంపిడివో

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు: ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఎంపీడీవో సుగుణమ్మ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు లో ఇళ్ల నిర్మాణాలను మంగళవారం ఎంపీడీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాల సమస్యలు ఎదురైతే అధికారులు దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం గృహ నిర్మాణాల ప్రగతిని సమీక్షించారు. ఎంపీడీవో వెంట కార్యదర్శి యుగంధర్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సునీల్ కుమార్, రోహిణి లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

ప్రపంచ అడవుల దినోత్సవం

విశాలాంధ్ర-పలమనేరు : ప్రపంచ అడవి దినోత్సవం సందర్భంగా ఎం కోటూరు అటవీ ప్రాంతంలోకి స్థానిక వాణి కళాశాల లో చదువుకుంటున్న బాలికలను అడవిలో కి తీసుకువెళ్లి అడవి చూపించి వాటి ఆవశ్యకత గురించి తెలియజేశారు. అడవిలోనే వివిధ వృక్షాలను చూపించి అడవులను సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాణి కళాశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి, ఎఫ్ ఎస్ ఓ లు సుకుమార్, రమేష్, శివరంజని, లతోపాటు గార్డు వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్య రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత:కలెక్టర్

జిల్లా లో 1,64,051 మంది విద్యార్థుల కు రాగిజావ అందజేత

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా కలెక్టర్ హరి నారాయణ తెలిపారు. మంగళవారం తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి జగనన్న గోరుముద్దలో భాగంగా బడి పిల్లలకు ఉదయం పూట రాగి జావ ను అందించే కార్యక్రమంను వర్చువల్ విధానంలో లాంచనంగా ముఖ్యమంత్రి ప్రారంభించగా, చిత్తూరు జిల్లాలో కలెక్టర్ యం.హరినారాయణన్, చిత్తూరు శాసన సభ్యులు ఆరణి శ్రీనివాసులు, నగర మేయర్ అముద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న గోరుముద్దలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 2,457 పాఠశాలల్లోని 1,64,051 మంది విద్యార్థుల కు రాగిజావ ను సరఫరా చేయడం జరుగుతుందని, మధ్యాహ్న భోజన పథకంలో ఇప్పటికే సమూల మార్పులు చేసి జగనన్న గోరుముద్ద ద్వారా ప్రతి రోజూ మెనూ మార్చి బలవర్ధకమైన, మెరుగైన, రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారంగా అందించడం జరుగుతున్నదని మంగళవారం, గురువారం, శనివారం రాగిజావ అందించడం జరుగుతుందన్నారు. చిత్తూరు శాసన సభ్యులు శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగంలో సమూల సంస్కరణలు చేస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగా జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, నాడు - నేడు, ట్యాబ్ ల పంపిణీ, ఇలా ఎన్నో కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని తెలిపారు. నగర మేయర్ అముద మాట్లాడుతూ జగనన్న గోరుముద్దలో భాగంగా ఇప్పటికే వారానికి 15 వెరైటీలు, ఐదు రోజుల పాటు గుడ్డు, 3 రోజులు చిక్కీ, ఇకపై 3 రోజులు రాగిజావ కూడా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి చిత్తూరు డివైఈఓ చంద్రశేఖర్, ప్లానింగ్ కోఆర్డినేటర్ గుణశేఖర్ రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి లక్ష్యం గా ఫ్యాక్టరీ నిర్మాణం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం లో మూడా ఛైర్మెన్ వెంకటరెడ్డి యాదవ్ మంగళవారం రోజున ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ సంస్థ ప్రతనిధులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ నియోజక వర్గ పరిధిలో ఉన్న నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఈ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రావడం జరిగిందని తెలిపారు అందులో భాగంగానే ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ వారు పుంగనూరు మండలము ఆరడి గుంట గ్రామములో ఫెర్రో అల్లాయ్స్ ఫ్యాక్టరీని సుమారు రూ.160 కోట్ల పెట్టుబడితో 60 ఎకరాలలో నిర్మించడానికి ముందుకొచ్చారు. ప్రాథమిక స్థాయిలో ఈ సంస్థలో 250 మందికి ప్రత్యక్షంగాను 400 మందికి పరోక్షంగాను ఉద్యోగా అవకాశం కల్పించబడుతుందని తెలియచేశారు. ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ భారతదేశములో పైపుల తయారీలో రంగంలో ప్రథమ స్థానములో ఉంది. బహుళ దేశాలకి పైపులను ఎగుమతి చేస్తున్నారు. ప్రస్తుతము భారతదేశములో పశ్చిమ బెంగాల్ లోను, తమిళనాడులోను మరియు ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో తమ కర్మాగారములు కలిగిఉన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి , రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీ పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి రాజంపేట పార్లమెంటు సభ్యులు యం.పి పెద్దిరెడ్డి వెంకటమిథున్ రెడ్డి నాయకత్వములో పుంగనూరు. మండలములో పెర్రో అల్లాయ్స్ ప్యాక్టరీని నిర్మించడానికి ఎలక్ట్రో స్టీల్ వారు ముందుకొచ్చారు. పెర్రో అల్లాయ్స్ ఫ్యాక్టరీని నిర్మించడానికి ఈ ప్రాంతం చాలా అనుకూలముగా ఉంది. ముడి సరుకు లబ్యత విద్యుత్, చార్ కోల్ మరియు క్వార్ట్స్ లాంటివి కలిగి ఈ ఫ్యాక్టరీని పుంగనూరు మండలము ఆరడి గుంటలో ఉన్నందున పెట్టాలని నిర్ణయించినారు. ఈ ఉత్పత్తిని స్పెషల్ స్టీల్ నందు ఉపయోగిస్తారు. ప్రారంభంలో సాలీను 15000 టన్నులతో ఉత్పత్తి ప్రారంభించి దశలవారిగా సాలీను 60000 టన్నులకు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచబడుతుందన్ని తెలియచేశారు. ఈ సంస్థ 2023 మార్చి 24 వ తేదీన ఉదయము 9.45 ని॥లకు భూమి పూజ కార్యక్రమము జరుగునని తెలియచేశారు. ఈ కార్యక్రమములో సంస్థ ప్రతినిదులు సురేశ్ కండెల్ వాల్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మురలి మోహన్ బాబు, వైస్ ప్రెసిడెంట్ మరియు దొరై రాజ్ సీనియర్ జనరల్ మేనేజర్లు మరియు మున్సిపల్ చైర్మన్ అలీం బాషా ఎంపీపీ భాస్కర్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు నాగభూషణం ఫక్రుధిన్ షరీఫ్ నాగరాజ రెడ్డి చేంగా రెడ్డి జయరాం రెడ్డి రామచంద్ర రెడ్డి ఎండి అమ్ము %యఅ౩% నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

వర్షపునీరు వృధాగా పోనికుండా చూడాలి

- జిల్లా న్యాయ సేవ అధికార కార్యదర్శి, కరుణ్ కుమార్.

విశాలాంధ్ర -చిత్తూరు : నీటిని వృధాగా పోనీకుండా నీటిని పొదుపు చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ. కరుణ్ కుమార్ తెలిపారు మంగళవారం ఉదయం మున్సిపల్ కార్పొరేషన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ. శంకర్ బాబు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె. అరుణ,డ్వామా పిడి గంగాభవాని, గ్రౌండ్ వాటర్ డిప్యూటీ డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి లతో కలిసి ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటిని వృధాగా పోనీకుండా నీటిని పొదుపు చేయవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మానవాళికి అవసరమైన జీవనానికి నీరు ఎంతో ముఖ్యమని, అలాంటి నీరు అనేక రకాలుగా కాలుష్యం అవుతుందని, కాలుష్యరహిత నీరు అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో మునిసిపల్, గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. కొన్ని దేశాలలో నీటి కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారని, అలా కాకుండా అందరికీ మంచినీరు అందించాలన్నదే ప్రభుత్వం యొక్క ఉద్దేశంని, భగీరథ ప్రయత్నం లో భాగంగానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జలజీవన్ మిషన్ పథకమును అమలు చేస్తున్నారని తెలిపారు. భూ ప్రపంచం లో ప్రాణం ఉన్న జీవరాసులకు నీరు అవసరమని, నీటిని పొదుపుగా వాడడం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. నేటి నీటి పొదుపే రేపటికి జీవనదారమని ప్రతి ఒక్కరు గ్రహించి నీటిని పొదుపుగా వాడు కోవలన్నారు. వర్షపు నీరు వృధాగా పోకుండా భూమిలోకి ఇంకే విదంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే రాబోయే తరానికి మనం నీరు అందించిన వారు అవుతామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ అరుణ మాట్లాడుతూ పట్టణంలో సుమారు రెండు లక్షల మంది జనాభాకు అవసరమైన నీటిని సరఫరా చేస్తున్నామని, కొన్ని ప్రాంతాలలో ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్నామని తెలిపారు. అడవి పల్లి రిజర్వాయర్ నుండి చిత్తూరు పట్టణానికి పైపు లైన్ ద్వారా నీటిని తీసుకురావడానికి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. పట్టణంలోని మూడు చెరువులను కలుషితం లేని చెరువులుగా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు డ్రైనేజ్ కు సంబంధించిన వాటర్ చెరువుల్లోకి మళ్లించకుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, గృహాలు నిర్మించేవారు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవలన్నారు. దీని వల్ల వర్షపు నీరు వృధాగా పోనీయకుండా భూమిలోకి నింపాలన్నారు. 2024 నాటి కళ్ళ పట్టణం లోని ప్రతి కుటుంబానికి జల జీవం మిషన్ పథకం ద్వారా మంచి నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ ఈ. శంకర్ బాబు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఇంటింటికీ త్రాగునీరు అందించాలన్న ముఖ్య ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హార్ గర్ జల్, జలజీవన్ మిషన్ పథకం ద్వారా 2024 నాటికి ప్రతి కుటుంబానికి పరిశుద్ధమైన మంచి నీరు అందించడ కోసం పనులు జరుగుతున్నాయని,ఇప్పటికే కొన్ని గ్రామాలలో కుటుంబాలకు జలజీవం మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామము తో పాటు గ్రామంలో ఉన్న పాఠశాలలకు పంచాయతీ, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు కూడా మంచి నీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి గంగాభవాని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లాలో రైతులకు ఉపయోగపడే విధంగా చెక్ డమ్స్, ఫామ్ ఫౌండ్స్, అటవీ ప్రాంతంలో కందకాలను తవ్వివర్షపునీరు భూమి లోకి ఇంకి భూగర్భజలాలు పెంపొందించే వంటి పనను చేపట్టడం జరుగుతుందన్నారు. ఆజాద్ కా అమృత్ మహోత్సవం లో బాగంగా కేంద్ర ప్రభుత్వం అమృత సరోవర్ పథకం ద్వారా జిల్లాలోని అన్ని చెరువులకు సంబంధించి అన్ని రకాలుగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ, మున్సిపల్ శాఖ పరిధిలో హార్ గర్ జల్, జలజీవన్ మిషన్ పథకం ద్వారా జిల్లా లో చేపట్టుతున్న నీటి సరఫరా సంబంధించి వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అంతకు ముందు నేటి నీటి పొదుపు రేపటికి జీవనాధారం పై ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జలాల శాఖ ద్వారా జిల్లా లో జల శక్తి అభియాన్ పథకం ద్వారా చేపట్టుతున్న పనులకు సంబంధించి డిడి గోవర్ధన్ రెడ్డి వివరించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా జిల్లా చేపట్టే పొల్యూషన్ కార్యక్రమాల గురించి, నీటి పర్యావరణ పరిరక్షణ, నీటి కాలుష్య నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలకు సంబంధించి ఏ ఈ. శశికళ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్, జిల్లా పంచాయతీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ,జిల్లా పరిశ్రమలు,జిల్లా వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, జల వనరుల శాఖ అధికారులు,యన్ జి ఓ లు తదితరులుపాల్గొన్నారు.

శాసనసభ కాదు అది వైసిపి కౌరవ సభ

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : అమరావతి కేంద్రంలో ఇప్పుడు జరుగుతున్నది సాధన సభ కాదని అది వైసిపి ప్రభుత్వం కౌరవ సభ అని మండల టిడిపి అధ్యక్షుడు స్వామిదాస్ మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతియాదవ్ నియోజకవర్గం టిడిపి మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి నియాజ్ అలీ ధ్వజమెత్తారు. గంగాధర నెల్లూరు మండలం వరత్తూరు పంచాయతీకి చెందిన మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షుడు జ్యోతియాదవ్ కుమారుడు హర్షవర్ధన్ కు 10 పుట్టినరోజు సందర్భంగా అన్నక్యాంటీన్లో పలువురు టిడిపి నేతలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం అన్న క్యాంటీన్లో 146వ రోజు సందర్భంగా అన్నదాత జ్యోతి యాదవ్ తో కలిసి పలువురు నేతలు 200 మంది పేదలకు అన్నదానం చేశారు. విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే బాల వీరాంజనేయులు, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి పై అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు భౌతికంగా దాడులు చేయడం పై తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మునిరాజులయాదవ్, ఎట్టేరి కోదండరెడ్డి, కుమార్ నాయుడు, శేఖర్ రాజు, మెహిది, అరుణ్ నాదన్, నరసింహులు, జాన్, సగి కుమార్, బుజ్జిబాబు, ప్రకాష్, పాల్గొన్నారు.

రాగి జావ పంపిణి

విశాలాంధ్ర-పలమనేరు: గంటావురు లోని ఇందిరమ్మ కాలనీ ఎం.పీ.యు.పి ఉర్దూ స్కూల్ నందు మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.మునఫ్ ఆధ్వర్యంలో "జగనన్న గోరుముద్ద-రాగి జావా ప్రారంభోత్సవ కార్యక్రమం" ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. మునఫ్ మాట్లాడుతూ... జగనన్న గోరుముద్ద లో భాగంగా మంగళవారం మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పిల్లలకు పౌష్టిక ఆహారంలో భాగంగా రాగి జావాను పిల్లలకు అందించి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల వార్డ్ కౌన్సిలర్ ఎస్.కె నూరి పి.సి కమిటీ చైర్మన్ ఎస్ షాహిన ప్రక్క వార్డ్ కౌన్సిలర్ ఎస్.కె కరీమా ఫి.సీ కమిటీ సభ్యులు, పిల్లలు తల్లితండ్రులు ఉపాధ్యాయులు పాల్గొని ఈ కార్యక్రమానికి విజయవంతం చేశారు.

సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం స్కంద పుష్కరిణి సమీపం కొమరగిరి కొండపై వెలసి ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యం స్వామి ఆలయంలో మంగళవారం ఉదయం అభిషేకాలు పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పుష్పాలను అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకు న్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు కుప్పారెడ్డి పయనీరెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

టమోటో గ్రేడింగ్ యంత్రం ట్రయల్ రన్

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మార్కెట్ యార్డు నందు ఆధునిక టొమాటో గ్రేడింగ్ యంత్రం ట్రైల్ రన్ ను పరిశీలించిన చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్ .శ్రీనివాసులు(వాసు) ఏఎంసీ చైర్మన్ పిహేమంత్ కుమార్ రెడ్డి వి .సంజీవ కుమార్ కార్యదర్శి, సభ్యులు సుబ్రమణ్యం రైతు సోదరులు, వ్యాపారస్తులతో పాటు యార్డు ఇంచార్జీ కే .జ్ఞానాంబ, ఎస్ శంకర్ రెడ్డి,రత్నమ్మ, పి.లోకేష్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర- పులిచెర్ల-కల్లూరు: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని సర్పంచ్ రాణి అన్నారు. పులిచెర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల పౌష్టికాహారం ప్రవేశపెట్టిన రాగి జావా కార్యక్రమాన్ని సర్పంచ్ రాణి, పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ రేష్మ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం సూర్య నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలపై చైర్మెన్ సమీక్ష

విశాలాంధ్ర - వి. కోట: జగనన్న ఇళ్ల నిర్మాణాలపై జిల్లా పరిషత్ చైర్మన్ జి. శ్రీనివాసులు సమీక్షా సమావేశం నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో గృహనిర్మాణ శాఖ, వెలుగు, ఉపాధిహామీ శాఖల అధికారులతో చిత్తూరు ఉమ్మడి జిల్లాల జడ్పిచైర్మన్ జి.శ్రీనివాసులు(వాసు) మాట్లాడుతూ మండల పరిధిలో గృహ నిర్మాణాల పురోగతి, బిల్లుల చెల్లింపు, తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. గృహాలు మంజూరై వివిధ నిర్మాణ దశలలో ఉన్న గృహ నిర్మాణాల లబ్ధిదారులకు వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. అలాగే ఉపాధిహామీ ద్వారా గృహనిర్మాణ లబ్ధిదారులకు కేటాయించిన బిల్లులు కూడా సకాలంలో నమోదు చేసి చెల్లించాలన్నారు. అవసరమైన లబ్ధిదారులను గుర్తించి వెలుగు ద్వారా రుణాలు మంజూరు చేసి గృహనిర్మాణాలకు సహకరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి కే.యువరాజ్ , గృహ నిర్మాణ శాఖ ఎ.ఇ, ఉపాధిహామీ శాఖ ఎపిఓ సిబ్బంది, వెలుగు సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ పంపిణీ

విశాలాంధ్ర - రామకుప్పం : విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న జగనన్న గోరుముద్ద కార్యక్రమం లో భాగంగా వారానికి మూడు రోజులు అదనంగా రాగి జావ పంపిణీ చేయాలన్న లక్ష్యంతో మంగళవారం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు మండల వైసీపీ అధ్యక్షుడు బాబురెడ్డి కో కన్వీనర్ చంద్రారెడ్డి ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాగి జావ పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎదిగే పిల్లలకు అవసరమైన విటమిన్లు ప్రొటీన్లు రాగి జావ లో సమపాళ్ళ లో ఉంటాయని పౌష్టికాహారం పంపిణీ చేసి విద్య తో పాటు విద్యార్థులకు శారీరక ధృఢత్వానికి దోహదపడుతుందని వారానికి మూడు రోజుల పాటు రాగి జావ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు కార్యక్రమంలో ఎంపిపి సుబ్రహ్మణ్యం మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మురళి మండల కో ఆప్షన్ సభ్యులు బర్కతుల్లా వైస్ సర్పంచ్ ఏజాజ్ యశ్వంత్ రెడ్డి మరియు మండల విద్యాశాఖాధికారి మహబూబ్ బాషా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టెండరు నోటీసు

పంచాయతీ రాజ్ విజిలెన్స్ & క్వాలిటీ కంట్రోల్ డివిజన్, చిత్తూరు ఆఫీసునకు(ఏప్రిల్ 2023-మార్చి 2024) బాడుగ వాహనము కావలెను. పాల్గొనదలచిన వారు ఈ క్రింది చిరునామాను సంప్రదించగలరు.

షెడ్యూల్ తీసుకొను తేది	: 21.03.2023 నుండి 29.03.2023 సాయంత్రం 3.00 గం.ల వరకు.
టెండరు షెడ్యూల్ చివరి తేది	:31.03.2023 ఉ॥ 10.00 గం॥ నుండి మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు
టెండరు తెరుచు సమయం	:31.03.2023వ తేది మ॥ 4.00 గం॥లకు
అడ్రసు	: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, విజిలెన్స్ & క్వాలిటీ కంట్రోల్ (పి.ఆర్), డివిజన్, జెండాల పార్కు, చిత్తూరు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

శ్రీసిటీని సందర్శించిన సింగపూర్ కాన్సుల్ జనరల్

విశాలాంధ్ర- సత్యవేడు: చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మంగళవారం శ్రీసిటీని సందర్శించారు. స్థానిక బిజినెస్ సెంటర్ వద్ద శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డిఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ మౌళిక సదుపాయాలు, సుస్థిరత, హరిత హిత చర్యలు, ప్రగతి, ప్రత్యేకతల గురించి వివరించారు. ఈ పర్యటనపై డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి వ్యాఖ్యానిస్తూ, ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఆసియాన్)లో భారతదేశానికి అతిపెద్ద వాణిజ్య మరియు పెట్టుబడి భాగస్వామిగా సింగపూర్ ఎదుగుతున్న నేపథ్యంలో కాన్సుల్ జనరల్ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుందన్నారు. సింగపూర్ నుండి శ్రీసిటీకిమరిన్ని పెట్టుబడులకు ఈ పర్యటన మార్గం సుగమం చేస్తుందనివిశ్వాసాన్ని వ్యక్తం చేశారు. శ్రీసిటీలో ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, పెట్టుబడిదారుల స్నేహపూర్వక వాతావరణం పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన ఎడ్గార్ పాంగ్, మరింత అభివృద్ధి చెందడానికి అవకాశమున్న అద్భుతమైన ప్రాజెక్ట్ శ్రీసిటీ అంటూ ప్రశంసించారు. శ్రీసిటీలో కొన్ని సింగపూర్ కంపెనీలు ఉండటంపై సంతోషం వ్యక్తం చేసిన ఆయన, భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సింగపూర్ కంపెనీలకు శ్రీసిటీ వ్యాపార సామర్థ్యాన్ని తెలిచేయనున్నట్లు పేర్కొన్నారు. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా, కాన్సుల్ జనరల్ పలు అంశాలపై ప్రశ్నలడిగి విషయాలు తెలుసుకున్నారు. వివిధ రంగాలలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ఆర్థిక ప్రోత్సాహకాలు, శ్రీసిటీలో వ్యాపారం చేయడం వల్ల కలిగే నిర్దిష్ట ప్రయోజనాలపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఎంటర్‌ప్రైజ్ సింగపూర్ ప్రాంతీయ డైరెక్టర్ శబరీష్ నాయర్‌తో సహా అధికారుల బృందంతో కాన్సుల్ జనరల్ పర్యటనకు విచ్చేశారు. పర్యటనలో భాగంగా శ్రీసిటీ పరిసరాలు వీక్షించడంతోపాటు ప్యాకేజింగ్ మెటీరియల్‌ను తయారు చేసే సింగపూర్‌కు చెందిన వైటల్ పేపర్ పరిశ్రమను సందర్శించారు.

చెత్త సేకరణకై ఎలక్ట్రిక్ ఆటోలు ప్రారంభం

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండల పరిధిలోని సప్తగిరి కాలనీ, రణధీరపురం పంచాయతీల్లో చెత్త సేకరణకు తుడా నుంచి పంపిణీ చేసిన ఎలక్ట్రిక్ ఆటోలను ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ప్రతి కాలనీలో ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరణకు ఉపయోగించేందుకు వీలుగా ఆటోలు ఇవ్వడం జరిగిందని,పంచాయతీలకు ఆటోల నిర్వహణ అదనపు భారం కాకూడదని భావించి డీజిల్ కాకుండా ఎలక్ట్రిక్ ఆటోలు ఇవ్వడం జరిగిందన్నారు. చెత్త సేకరణకు వచ్చే ఎలక్ట్రిక్ ఆటోలను సద్వినియోగం చేసుకోవాలని,రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త పడేయకండని సూచించారు. అనంతరం సప్తగిరి కాలనీ మహిళలతో సమావేశమైన మోహిత్ రెడ్డి ఒకవైపున ముఖ్యమంత్రి జగనన్న సంక్షేమ పథకాలు ఇస్తుంటే స్థానిక ఎమ్మెల్యే చెవిరెడ్డి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని వివరించారు. వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆ ఇద్దరినీ ఆదరించి ఆశీర్వదించాలని మహిళలకు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యేలపై దాడి అత్యంత హేయం: జేడీఆర్

విశాలాంధ్ర- సత్యవేడు: అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలపై వైసీపీ ఎమ్మెల్యేలు జరిపిన దాడి అత్యంత హేయమని, ఇది రాష్ట్ర చరిత్రలో ఒక మాయని మచ్చ అని సత్యవేడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకుడు జెడి రాజశేఖర్ విమర్శించారు.సోమవారం అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలు బాల వీరాంజనేయ స్వామి, బుచ్చయ్య చౌదరి లపై వైసీపీ ఎమ్మెల్యేలు దాడి చేయడాన్ని ఖండించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం పతనం మొదలైందన్నారు. టిడిపి ఎమ్మెల్సీల విజయాన్ని జీర్ణించుకోలేని వైసిపి నాయకులు, ప్రజల దృష్టి మరల్చేందుకే అసెంబ్లీలో టిడిపి ఎమ్మెల్యేలపై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. దళిత ఎమ్మెల్యే బాల వీరాంజనేయ స్వామి, మరో సీనియర్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరిపై సీఎం జగన్ తన ఎమ్మెల్యేలతో దాడి చేయించడం జగన్ అసహనానికి పరాకాష్ట అన్నారు. రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తున్నారని వైసిపికి గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రమణ్యం రాజు, గోవిందస్వామి, లోకయ్య రెడ్డి, పృథ్విరాజ్, వాసు, జెన్నిఫర్, రాజయ్య, వెంకటేష్, ఏం భూషణం, వేలాయుధం, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

విద్యార్థుల భవిష్యత్‌కు పౌష్టికాహారం ఏర్పాటు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్‌కు భరోసా కల్పించుటకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి సమూల మార్పులు తీసుకొస్తున్నారని బుచ్చినాయుడు కండ్రిగ పంచాయతీ ఉపసర్పంచ్ కే ఎం రాజా పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఇన్ చార్జి పాధ్యాయురాలు గౌరీ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ కెఎం రాజా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాగిజావ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వై యస్ ఆర్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలరెడ్డి, మాజీ ఎంపీటీసీ దేవత సంజీవయ్య, కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కే రమణయ్య ఆధ్వర్యంలో, ఆలత్తూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడికే శ్రీనివాసులు ఉపాధ్యాయుడు మూగాల వెంకటేశ్వర్లు, పి వీ కండ్రిగ పంచా యితీలో పరిధిలో ఉన్న పాఠశాలలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ పాల్ ఆధ్వర్యంలో కంచన పుత్తూరు మాజీ సర్పంచ్ గురవయ్య, పార్లపల్లి ఎంపీటీసీ వైస్ ఎంపీపీ ముని కృష్ణారెడ్డిలు మాట్లాడుతూ జగనన్న గోరుముద్ద ద్వారా బడి పిల్లలకు వారానికి మూడు రోజులు ఉదయం పూట రాగి జావ అందించే కార్యక్రమాన్ని నూతనంగా ప్రవేశపెట్టారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర- తొట్టంబేడు: జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ సంఘ సేవకులు కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో తొట్టంబేడు మండలం పూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణగా ఇచ్చారు. ఇందులో భాగంగా ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్ విద్యార్థులకు అందజేశారు. ముందస్తుగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి... పరీక్షలు బాగా రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరుకున్నారు. మండలానికి, పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. పరీక్షా సామాగ్రి అందజేసిన కలవగుంట భరత్ రెడ్డికి విద్యార్థులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి కుమార్, పాఠశాల కమిటీ చైర్మన్ చిత్ర, అశోక్, బాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడులలో చదువుతున్నామని గర్వంగా చెబుతున్న రోజులివి: మంత్రి రోజా

నేటి నుండి 2299 పాఠశాలల్లో జగనన్న గోరుముద్దలో అదనంగా రాగి జావ: కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : పేద, మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వ బడులలో చదువుతున్నామని గర్వంగా చెబుతున్న రోజులివి అని జగన్ మోహన్ రెడ్డి లాంటి ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి ఉండటం అదృష్టమని రాష్ట్ర పర్యాటక సంస్కృతిక వ్యవహారాలు, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి ఆర్.కె.రోజా అన్నారు. మంగళవారం ఉదయం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జగనన్న గోరుముద్దలో భాగంగా మరో పోషక ఆహారం రాగి జావ అందించే కార్యక్రమాన్ని తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి ప్రారంభించగా వర్చువల్ విధానంలో స్థానిక కలెక్టరేట్ లో రాష్ట్ర మంత్రి, జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి, విద్యా శాఖ అధికారులు, బడి పిల్లలు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. రాష్ట్ర మంత్రివర్యులు ఆర్.కె.రోజా మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పిల్లలు చక్కగా చదువుకోవాలని, ఆరోగ్యంగా ఉండాలని ఆర్థికంగా ఎదగాలని, సమాజంలో గౌరవంగా బ్రతకాలని ముఖ్యమంత్రిగా సంతకం చేసిన మొదటి రోజు నుండి ఆలోచిస్తూన్నారని అన్నారు. గత ప్రభుత్వం రూ.450 కోట్లతో మధ్యాహ్న భోజనం అమలు చేస్తే మెనూలో మార్పు చేస్తూ రూ.1824 కోట్లు ఖర్చు చేస్తున్నారని బాగా చదవాలని, విద్యార్థులు అలసిపోరాదని తల్లిస్థానంలో ఆలోచించి ముఖ్యమంత్రి బెల్లం కలిపిన రాగి జావను వారంలో మూడు రోజులు అదనంగా అందించడానికి మరో రూ.86 కోట్లు ఖర్చు చేస్తూ రూ.1910 కోట్ల వ్యయంతో 44,392 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మందికి అందించేలా నేడు ప్రారంభించారని అన్నారు. పాఠశాలలో నాడు-నేడుతో వసతుల మెరుగు, విద్యా కానుక, అమ్మ ఒడి, బైజుస్ కంటెంట్ ట్యాబ్‌లు, గోరుముద్ద వంటి పథకాలతో నేడు పిల్లలు గౌరవంగా ప్రభుత్వ బడులలో చదువుకుంటున్నామని గర్వంగా చెబుతున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పౌష్టికాహార లోప పిల్లలకు ఇది ఎంతగానో ఉపయోగపడి ఉత్సాహంతో చదువులోను, క్రీడలలోనూ రాణిస్తారని అన్నారు. తిరుపతి జిల్లాకు సంబంధించి 2299 పాఠశాలల్లో 1,55,577 మంది పిల్లలకు నేటి నుండి వారంలో మూడు రోజులు మంగళ, గురు, శనివారాలలో అందించనున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. శేఖర్, పాఠశాలల పిల్లలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యం కోసమే రాగి జావ:ఎమ్మెల్యే బియ్యపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విద్యార్థులకు ఆరోగ్యం కోసమే ముఖ్యమంత్రి జగన్ రాగి జావ అందచేయాలని నిర్ణయించారని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాగి జావ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బియ్యపు మధుసూదనరెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందివ్వాలన్నదే ముఖ్యమంత్రి జగన్ ఆశయమన్నారు. ఇందులో భాగంగానే రాగి జావ పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. ఈ రాగి జావ వారంలో మూడు పర్యాయాలు విద్యార్థులకు ఇస్తారన్నారు. ఇందుకు సహకరించిన సత్యసాయి ట్రస్టుకు ఆయన కృతజ్ఞతలు తెలియచేశారు. పిల్లలకు ఐరన్, కాల్షియం లోపాలు లేకుండా నివారించాలనే ఉద్దేశ్యంతో జగన్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుం దన్నారు. విద్యార్థులంతా శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంజూరు తారక శ్రీనివాసులు, గుమ్మడి బాలకృష్ణయ్య, పగడాల రాజు, షేక్ సిరాజ్ బాషా, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, నాని, చింతామణి పాండు, ఆర్కాడ్ శంకర్, రవి, స్వామిరెడ్డి భరత్ రెడ్డి, చిట్టివేలు జయగోపాల్, నందా, మధురెడ్డి, మునిరెడ్డి, పులిరామచంద్ర, శ్రీవారి సురేష్, లీలా, కొల్లూరు హరి నాయుడు, సెన్నీరు కుప్పం శేఖర్, జగదీశ్వరయ్య, పెరుమాళ్, సురేష్, సాగిరాబీ, హేమంత్, కార్తీక్, ధనలక్ష్మి, సుధ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో శోభకృతు నామ సంవత్సర ఉగాది వేడుకలను మంగళ వారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన డాక్టర్ కిషోర్స్ రత్నం పాఠశాలలో శోభకృతు నామ సంవత్సర ఉగాది వేడుకలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులు తెలుగుదనం ఉట్టిపడేలా సంప్రదాయ వస్త్రధారణతో అందరిని అలరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ .కిరణ్ కుమార్ మాట్లాడుతూ షడ్రుచుల కలయిక ఉగాది అని, తెలుగు వారి సంవత్సరాది అని ఉగాది వైశిష్ట్యాన్ని వివరించారు. పాఠశాల డైరక్టర్స్ కృష్ణకిషోర్, వాసంతీ కిషోర్ విద్యార్థులందరికీ ఈ సందర్భంగా ఉగాది శుభాకాంక్షల్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ఆచారి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

డియస్సీ ఆశావహుల చెవిలో పువ్వులు

-డా.యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి : ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకున్న ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద మధ్యతరగతి వారు తమ జీవనోపాధికి సరిపోతుందని కోటి ఆశలతో ఎదురుచూసే ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకాలు గత నాలుగు సంవత్సరాలుగా చేపట్టకుండా, కుంటి సాకులు చెబుతూ వైసిపి ప్రభుత్వం డియస్సీ ఆశావాహుల చెవిలో పువ్వులు పెడుతోందని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు. తరగతి గదిలో పెరిగిన విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా ఉపాధ్యాయుల భర్తీ చేపట్టకుండా, ఉన్న కొద్దిపాటి ఉపాధ్యాయుల చేతనే అదనపు సమయం పనిచేయిస్తూ శ్రమ దోపిడీ చేస్తోందని, అలాగే దీని ద్వారా ఇక ఉపాధ్యాయ నియామకాల అవసరమే లేదన్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రవర్తిస్తూ ఎంతోమంది నిరుద్యోగ ఉపాధ్యాయుల నోట్లో మట్టికొడుతోందని ఉమేష్ ఆరోపించారు.వేలు, లక్షల సంఖ్యలో ఉపాధ్యాయ నియామకాలు చేపడతానని ఎన్నికల సమయంలో హామీలు గుప్పించిన జగన్మోహన్ రెడ్డి, అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్కటంటే ఒక్క ఉపాధ్యాయ పోస్టు కూడా భర్తీ చేయకుండా ఉపాధ్యాయ నిరుద్యోగుల ఆశలపై వైసిపి ప్రభుత్వం నీళ్ళు చల్లిందని ఉమేష్ ఆరోపించారు.

వలంటీరుపై చర్యలు తీసుకోవాలి -చక్రాల ఉష

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నాగలాపురం మండలం నందనంలో తొమ్మిదో తరగతి బాలికపై అత్యాచార యత్నం చేసిన గ్రామ వలంటీరు మధురెడ్డిని కఠినంగా శిక్షించాలని తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు చక్రాల ఉష డిమాండు చేశారు. ఈ మేరకు ఆమె మంగళవారం నందనం వెళ్లి బాధితురాలిని పరామర్శించారు. సంఘటన పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. బాలికపై అత్యాచార యత్నానికి పాల్పడిన మధురెడ్డిని వెంటనే అరెస్టు చేసిన పోలీసులకు ఆమె అభినందనలు తెలిపారు. మధురెడ్డికి కఠిన శిక్ష పడే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందజేసే వలంటీరు ఇలా చేయడం బాధాకరమన్నారు. అదృష్టం కొద్దీ ఆ బాలిక తప్పించుకుందన్నారు. ఇక జగన్ పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోతోందన్నారు. దిశ చట్టం సక్రమంగా అమలు చేయక పోవడం వలనే మహిళలపై అత్యాచారాలు బాగా పెరిగి పోతున్నాయన్నారు. ఈ చట్టం అమలులో ప్రభుత్వ వైఫల్యం కారణంగా న్యాయం జరగదనే కారణంతో చాలా బాధితులు మౌనంగా ఉండి పోతున్నారని ఆమె చెప్పారు. సత్యవేడు మండలంలో ఇటీవల ఓ బాలికపై 60ఏళ్ల వృద్ధుడు అత్యాచారం చేశాడన్నారు. తిరుపతి పార్లమెంటు పరిధిలో ఇలాంటి సంఘటనలు ఎన్నో ఉన్నాయన్నారు. రేణిగుంట, వెంకటగిరి, శ్రీకాళహస్తి ఇలా చాలా ప్రాంతాల్లో బాలికలపై అత్యాచార సంఘటనలు జరిగాయన్నారు. వెలుగులోకి రాని సంఘటనలు చాలా ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రభుత్వ ఉదాసీన వైఖరి కారణంగానే మహిళలపై అత్యాచారాలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయన్నారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి మహిళలపై అత్యాచారాలకుపాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని... దిశ చట్టం కఠినంగా అమలు చేయాలని చక్రాల ఉష డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పాల్గొన్నారు.

ఎస్వీ కాలేజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఉగాది సంబరాలు

విశాలాంధ్ర - తిరుపతి : స్థానిక కారకంబాడి మార్గం లోని ఎ స్వీ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల లో మంగళవారం నాడు " ఉగాది సంబరాలు " నిర్వహించారు. ఉగాది అనగానే గుర్తొచ్చేయ్ సంస్కృతి , సంప్రదాయాల మేళవింపులతో , సంప్రదాయ వస్త్రాధా రణలతో ముచ్చటైన రంగవల్లులతో, కళాశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు , అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది ఉగాది సంబరాలను అంబరాన్నంటే విధంగా ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. రంగవల్లులతో, సాంప్రదాయ ఆటలతో, అంత్యాక్షరి, పాటల పోటీలు, కావ్య రచన పోటీలు ,ఫోటోగ్రఫీ పోటీలు, నృత్య పోటీలు , వంటల పోటీలు, కూరగాయల/ పండ్లు చెక్కడం వంటి పోటీలతో ప్రాంగణం అంతా సందడి గా మారింది . ఈ సందర్భంగా జరిగిన సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు , జానపద సంగీత నృత్య కార్యక్రమాలను విచ్చేసిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తిలకించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సంద ర్భంగా విద్యార్థులకు, సిబ్బందికి ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. విద్యార్థుల ఆటపాటలతో, కేరింతలతాయో, ఏంటో ఘనంగా " ఉగాది సంబరాలు " కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని అందరిని అలరించారు.కళాశాల చైర్మన్ ఏ గంగిరెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ అంబవరం మరియు సెక్రటరీ ప్రదీప్ అంబవరం గారు మాట్లాడుతూ ఇలాంటి వినోద భరిత కార్యక్రమాలను ఆహ్లాదాన్ని, సామరస్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.

శ్రీరామలో అంతర్జాతీయ అడవుల దినోత్సవం

విశాలాంధ్ర - రేణిగుంట : శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ అడవుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. తిరుపతి - కరకంబాడీ రహదారి శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవ విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ అడవుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. జాతీయ సేవ విభాగం వాలంటీర్స్ అన్నాస్వామిపల్లె లో ఉన్న పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు అడవులు వాటి పరిరక్షణ అనే అంశం మీద అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పాఠశాల పరిసరాల్లో మొక్కలు నాటారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. జయచంద్ర మాట్లాడుతూ మనం పీల్చే గాలి మొక్కల నుంచే వస్తుందని మరియు వన్యప్రాణులు మనుగడ కోసం మనం అందరం అడవులని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మన్నెం. రామిరెడ్డి , డైరెక్టర్స్ మన్నెం. రామసుబ్బారెడ్డి, మన్నెం. అరవిందుకుమార్ రెడ్డి , విభాగాధిపతి జి. లక్ష్మీకాంత్, జాతీయ సేవ విభాగం కన్వీనర్ యెస్.చక్రీ శ్రీధర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



విశాలాంధ్ర -తిరుపతి : మంగళవారం రోజున స్థానిక తిరుపతిలోని నగరపాలక ప్రాథమిక పాఠశాల, పట్నూలు వీధి నందు జగనన్న గోరు ముద్దలో భాగంగా అదనంగా విద్యార్థులకు పోషక విలువలు పెంపొందించే దిశగా మధ్యాహ్న భోజన పథకంలో అదనంగా రాగిజావను విద్యార్థులకు అందించాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈరోజు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది .అందులో భాగంగానే ఈరోజు పట్నూలు వీధి పాఠశాలలో వార్డు కార్పొరేటర్ శ్రీమతి బస్వా గీత గారి చేతుల మీదుగా రాగి జావను పాఠశాల విద్యార్థులకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునికృష్ణ నాయుడు, బసవా బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు జయంతి ,హేమమాధురి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా దేవాన్ష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర -వెంకటగిరి : కురుగొండ్ల రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్చార్జ్ కురుగొండ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మనమడు మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనయుడు నారా దేవాన్ష్ జన్మదిన సందర్భంగా వెంకటగిరిలోని అన్నక్యాంటీన్ వద్ద 450 మంది ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కెవికె ప్రసాద్, రాష్ట్ర బిసి సాధికార సమితి సభ్యులు తాండవ చంద్రారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు మంకు ఆనంద్, తిరుపతి పార్లమెంట్ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి పునుగోటి విశ్వనాథం, సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లపూరి సుధాకర్, సెల్ ఉపాధ్యక్షులు మచ్చల వేణు, సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టిపు చలపతి, యువత కార్యదర్శి ఆవుల మురళి, టౌన్ సెల్ అధ్యక్షులు మల్లారం బాబు, నియోజకవర్గ సెల్ ఉపాధ్యక్షులు మోమిడి నరసింహులు, టౌన్ కమిటీ సభ్యులు జానపాటి బాలకృష్ణ, దొడ్డి భాస్కర్ రెడ్డి, రూరల్ మండల యువత అధ్యక్షులు శివ, వెంకటగిరి టౌన్ , బాలాయపల్లి మండల ఐటీడీపీ కోఆర్డినేటర్ లు షేక్ గౌస్ భాష, బూతు ప్రసన్న కుమార్, యువత నాయకులు నూకల శివ, నాయకులు హేమంత్, సుకుమార్, శివతేజ, నాని, సాయి, 21 వార్డ్ నాయకులు మెట్టు భాష, గోపాల్, పెట్లూరు నాయకులు జలగం బాబు, పాతనాలపాడు నాయకులు కురుగొండ్ల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నస్వామి నాయుడు మృతి టీడీపీకి తీరని లోటు

-గాలి మురళీ నాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం ఇలగ నూరుకు చెందిన దావులూరి చిన్నస్వామినాయుడు మృతి టీడీపీక తీరని లోటని ఆ పార్టీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు అన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన చిన్నస్వామి నాయుడు భౌతిక కాయానికి మంగళవారం ఆయన పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దివంగత నేత మాజీ మంత్రివర్యులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి మేనల్లుడు రాము, పాల సొసైటీ మాజీ చైర్మన్ మునిరాజా నాయుడు, మాజీ ఎంపీటీసీ భాస్కరయ్య, మాజీ సర్పంచులు రామా నాయుడు, లక్ష్మమ్మ, మునిరత్నం, మాజీ పార్టీ అధ్యక్షులు భాస్కర్ నాయుడు, శంకర్ నాయుడు, మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర- తొట్టంబేడు: విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తొట్టం బేడు మండల ఎంపీపీ ఉన్నం నిర్మల వాసుదేవ నాయుడు, విద్యాశాఖ అధికారిణి సిహెచ్‌ఎం భారతి చెప్పారు. తొట్టంబేడు మండలం పెద్దకన్నలి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం జగనన్న గోరు ముద్ద కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు రాగి జావ పంపిణీ కార్యక్రమాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఉన్నం నిర్మల మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రతిరోజు పౌష్టికాహారాన్ని అందిస్తోందన్నారు. ఇపుడు మళ్లీ రాగి జావ పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రైవేటుకు దీటుగా నాడు-నేడు కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపురేఖలు సంతరించుకున్నాయన్నారు. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలకే పంపించాలని ఎంపీపీ కోరారు. ఇక ఎంఈవో భారతి మాట్లాడుతూ మంగళవారం మండలంలోని పెద్ద కన్నలి ప్రాథమిక పాఠశాల, సాంబయ్యపాలెం లోని ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు అందించామన్నారు. సాంబయ్యపాలెంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలకు సర్పంచ్ సుజాతమ్మ, వైసీపీ నాయకులు జగదీశ్వర్ రెడ్డిలు సుమారు 170 మంది విద్యార్థులకు గ్లాసులను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీలు కన్నలి మల్లికమ్మ, గరటారెడ్డి, పెద్ద కన్నలి ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసులు, సాంబయ్యపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార్టిన్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు మంగీలాల్ పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరీక్ష పత్రాలను పోలీస్ స్టేషన్‌కు చేర్చిన ఎంఈఓ

విశాలాంధ్ర - వెంకటగిరి: 3 ఏప్రిల్ 2023 నుండి 18 ఏప్రిల్ 2023 వరకు జరగనున్న వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి మండలాలకు సంబంధించిన పరీక్ష లకు సంబంధించి, తిరుపతి కార్యాలయం నుండి వచ్చిన మొదటి విడత ప్రశ్నాపత్రాలను ట్రంకు బాక్సులలో ఈరోజు వెంకటగిరి పోలీస్ స్టేషన్ చేర్చినట్లు వెంకటగిరి ఎంఈఓ తిరుపతి వెంకటేశ్వర్లు మీడియాకు తెలియజేశారు వెంకటగిరి మండలంలో 6 పరీక్ష కేంద్రాలు. జెడ్పి బాలుర ఉన్నత పాఠశాల వెంకటగిరి, జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల వెంకటగిరి, ఉన్నత పాఠశాల వెంకటగిరి, మోడల్ స్కూల్ వెంకటగిరి, ఫ్రాన్సిస్ హై స్కూల్, వెంకటగిరి,విశ్వోదయ ప్రభుత్వ జూనియర్ కాలేజ్, వెంకటగిరి. డక్కిలి మండల కేంద్రంలో జెడ్పి హై స్కూల్.బాలాయపల్లి మండల కేంద్రంల పరీక్షా కేంద్రాలుజెడ్పీ హైస్కూల్, బాలాయపల్లి, జడ్పీ హైస్కూల్, జయంపు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు రూట్ ఆఫీసర్లుగా వెంకటగిరి తిరుపతి వెంకటేశ్వర్లు.అదే విధంగా డక్కిలి కె. వెంకటేశ్వరరావు లను తిరుపతి నియమించారని ఆయన తెలిపారు.

విజేత హైస్కూల్‌లో ఉగాది వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మన సంస్కృతీ సంప్రదాయాలను అనుసరించి మంగళవారం విజేత ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ముందస్తుగా ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ పట్టు పంచెలను ధరించి తెలుగు నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. షడ్రుచులతో ఉగాది పచ్చడి తయారు చేసి, విద్యార్థులకు ఉగాది పండుగ విశిష్టతను గురించి విద్యార్థులకు వివరించారు. ప్రకృతిలోని మార్పులకు అనుగుణంగా తెలుగు నెలలు ఏర్పడ్డాయని, రుతువులకు అనుగుణంగా మన జీవన విధానం కొనసాగుతున్నదన్నారు. ఉగాది తెలుగు లోగిళ్లలో నవకాంతులను నింపుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విజేత పాఠశాల డైరెక్టర్ సుబ్బరామిరెడ్డి పాల్గొని విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల యొక్క విశిష్టతను గురించి వివరించారు. ఈ పండుగ సంబరాల్లో ప్రిన్సిపాల్ రామ్ ఉమా సింగ్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.